క్లుప్తంగా

ఎస్పీకి సన్మానం



ములుగు: నూతనంగా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గురువారం శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిశ నాగరమేశ్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ పెండ్యాల ప్రభాకర్, బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేశ్, మునిగెల మహేశ్, మహేశ్, బోడ ప్రవీణ్, కొమురం నితిన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీకి శుభాకాంక్షలు



మంగపేట: ఏటూరునాగారం ఏఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన సిరిశెట్టి సంకీర్త్‌ను జ్వాలాయూత్, ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేశ్, సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలాయూత్, ట్రస్ట్ సభ్యులు చెల్లుపట్ల ముకుందం, బోడ జయరాజ్, కిరణ్, తరుణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ములుగు రూరల్: మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శుల నియామకాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం మండలానికి గోవింద్ రాజ్ కుమార్, కొత్తగూడ మండలానికి గుగులోత్ సరేస్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొగిల మహేష్, నాయకులు సురేష్, కుమారస్వామి తిరుపతి, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు గురువారం వాహన తనిఖీ నిర్వహించారు. ప్రయాణికుల గుర్తింపు కార్డులను పరిశీలించి ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నది అడిగి తెలుసుకున్నారు.

కంటి పరీక్షలు నిర్వహించాలి



ములుగు: శిబిరానికి వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. సాంకేతిక లోపాలను అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిక్ క్వాలిటీ కంట్రోల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డితో కలిసి డాటా ఎంట్రీ ఆపరేటర్ల పనితీరును పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. వివరాలను తప్పులు లేకుండా రికార్డులో పొందుపరచాలని అన్నారు. 11రోజుల్లో 31,463మందికి పరీక్షలు నిర్వహించి 4,429మందికి రీడింగ్ గ్లాసులు అందించామన్నారు. 3,312 మంది కోసం ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి రాజన్న, ఏఎస్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మడిదొడ్డిలో..

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పాయం జయలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల: మండలంలోని గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని వరికోల్‌పల్లి, నైన్‌పాక, జడల్‌పేట, బావుసింగ్‌పల్లి, గోపాలపూర్, ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్, చిట్యాల, ఏలేటిరామయ్యపల్లి, చింతకుంటరామయ్యపల్లి, కైలాపూర్ గ్రామాలలో సీసీ రోడ్లకు, నైన్‌పాక, ఏలేటిరామయ్యపల్లి, కైలాపూర్ గ్రామాలలో రూ.60లక్షల నిధులతో నూతన గ్రామపంచాయితీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందన్నారు. గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా అన్ని సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. చల్లగరిగలో తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. జూకల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బావుసింగ్‌పల్లి, ముచినిపర్తి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, చిట్యాల, టేకుమట్ల జెడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శులు మండికొండ రవీందర్‌రావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రాజ్ మహ్మద్, మండల స్పెషల్ ఆఫీస్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సమ్మయ్య, పీఆర్ ఏఈ రవికుమార్, ఆర్ఐ రాజు, సర్పంచ్‌లు పెండెల సాంబయ్య, తొట్ల లక్ష్మి ఐలయ్య, కామిడి రత్నాకర్‌రెడ్డి, నారాయణరావు, దుప్పటి రజిత శ్రీనివాస్, రమాదేవి రవీందర్‌రెడ్డి, కర్రె మంజుల అశోక్‌రెడ్డి, పుట్టపాక మహేందర్, పూర్ణ చందర్ రావు, ఏలేటి సరోజనలింగారెడ్డి, చింతల శ్వేత సుమన్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, జంబుల తిరుపతి, కట్టికోళ్ల రమేష్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయా గ్రామాలలో దాదాపు రూ.70లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అందజేశారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం



బొడ్రాయి వేడుకల్లో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

టేకుమట్ల: దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ పండుగా నేటి(శుక్రవారం)తో ముగియనుంది. గ్రామంలోని ఇళ్లల్లో చలువ పందిళ్లు, టెంట్లు వేసుకుని ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. మూడు తరాల ఆడపడుచులను ఇంటికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీభూలక్ష్మీ, మహాలక్ష్మీల బొడ్రాయి విగ్రహాలతో పాటు, పోచమ్మతల్లి, పోతలింగన్న విగ్రహాలకు వేదమంత్రాలు, మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామంలో ఆడపడుచులు అంతా మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిలు గురువారం హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాలుగు రోజుల పాటు కొనసాగే బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా హోమం, కుంకుమార్చనల కార్యక్రమాన్ని పురోహితులు పురాణం రఘునందన్‌శర్మ వేదమంత్రాలతో నిర్వహించారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గ్రామస్తుల కోరిక మేరకు..



పది సంవత్సరాలుగా గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుకుంటున్న గ్రామస్తుల కోరికను నెరవేర్చినందుకు ఆనందంగా ఉంది. అందరి సహకారంతో ప్రశాంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమం దైవ సంకల్పంగా భావిస్తున్నా.

– సరోత్తంరెడ్డి, సర్పంచ్ టేకుమట్ల

అందరం వచ్చాం..



గతంలో తల్లిగారింటికి పండగలకు మాత్రమే వచ్చేవాళ్లం. బొడ్రాయి పండుగ సందర్భంగా తల్లిగారింటికి అక్కా చెల్లెలందరం పిల్లా పాపలతో రావడం, ఒకే చోట కలువడం మరిపోలేం. ఇలా ఒకే సారి అందరం కలువడం కొన్ని సంవత్సరాలు అవుతుంది.

– ఎరివెల్లి సమ్మక్క, గృహిణి, నైన్‌పాక, చిట్యాల మండలం

కొనసాగుతున్న యాత్ర



సత్యనారాయణరావుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

భూపాలపల్లి రూరల్: టీపీసీసీ సభ్యుడు, పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్ర గురువారం నాటికి ఏనమిదో రోజుకు చేరుకుంది. ఉదయం కేటీకే ఓసీ–2లో ప్రారంభైన యాత్ర పుల్లూరురామయ్యపల్లి, మహబూబ్‌పల్లి, పిల్లోనిపల్లి, గంగ్రపల్లి, కుందూరుపల్లి, మంజూర్‌నగర్, 1000 క్వార్టర్స్ వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో సత్యనారాయణరావుకు స్వాగతం పలికారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కర్ణాకర్, రాజేందర్ పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం



మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు, మహిళలకు, యువతకు వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్‌తో కలిసి మాట్లాడారు. భారతదేశ అభివృద్ధిని ప్రపంచదేశాలు గుర్తించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ఆర్థిక అభివృద్ధిని మెరుగు పరిచే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, సామల మధుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థి ప్రతిభ



యశ్వంత్‌కు ప్రశంసపత్రం అందజేస్తున్న కేరళా మంత్రులు

కాటారం: సౌత్ ఇండియా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో లై–ఫై టెక్నాలజీతో మండల కేంద్రానికి చెందిన ఆదర్శ హై స్కూల్ విద్యార్థి యశ్వంత్ ప్రతిభ కనబర్చాడు. జనవరి 27 నుంచి 31 వరకు కేరళా రాష్ట్రంలోని త్రిశూర్‌లో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో విద్యార్థి లై–ఫై టెక్నాలజీతో రూపొందించిన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనకు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) ప్రత్యేక అవార్డును అందజేశారు. కేరళ విద్యా, కార్మికశాఖ మంత్రి రాజన్, విద్యాశాఖ డైరెక్టర్ జీవన్‌బాబు అభినందించి మెమెంటో, ప్రశంసపత్రం, నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. విద్యార్థి యశ్వంత్, గైడ్ టీచర్ బీఏ రావును డీఈఓ రామ్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత గురువారం అభినందించారు.

5 నుంచి ప్రజాచైతన్య యాత్ర

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారంలో ఈనెల 5నుంచి ప్రజా చైతన్య యాత్రను ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం నుంచి బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల సునీల్‌రెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ కాళేశ్వరం యూత్ అధ్యక్షుడు రేవెల్లి రాకేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో 5న అన్నారం, 6న కాళేశ్వరం, 7న మహదేవపూర్, 11న మహాముత్తారం, 13న పలిమెల, 18న మల్హర్, 23న కాటారం మండలాల్లో యాత్ర సాగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమ్మక్క–సారలమ్మ మినీ జాతరలు



కుంట్లం వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల పంచాయతీలోని కుంట్లం, అన్నారం గ్రామాల్లో శ్రీసమ్మక్క–సారలమ్మ మినీ జాతరలు కొనసాగుతున్నాయి. శివసత్తుల పూనకాలతో తల్లుల చెంతకు డప్పు చప్పుల్లతో తరలివెళ్లారు. గద్దెల వద్ద తల్లులకు భక్తులు గురువారం మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పలుగుల సర్పంచ్ మానెం లస్మయ్య, ఉపసర్పంచ్ వెంకటేష్, అన్నారం సర్పంచ్ రమాదేవిశేఖర్, ఎంపీటీసీ దుర్గయ్యలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



సమ్మక్కను దర్శించుకుంటున్న పుట్ట మధు

మల్హర్: మండలంలోని కొయ్యూరు నాగులమ్మ ఆలయ ఆవరణలో నూతనంగా వెలిసిన సమ్మక్క గద్దెలను బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జిల్లా యువజన యువకుడు జక్కు రాకేష్ గురువారం దర్శించుకోని, ప్రత్యేక పూజలు చేశారు. మంథని నియోజకవర్గ ప్రజలు ఆయూరారోగ్యలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల మహిళ అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మండల కోఆప్షన్ సభ్యుడు అయ్యూబ్‌ఖాన్, కొయ్యూరు సర్పంచ్ లింగమూర్తి, నాయకులు యాదగిరిరావు, తాజోద్దిన్, బాపు యాదవ్, సమ్మయ్య నాయక్, సుమన్, రమేష్, శ్రీశైలం, సమ్మయ్య, రాజేశ్వర్ రావు, సతీష్, రాజు, సంపత్, కత్తెరసాల, శేఖర్, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధిహామీ’ అమలు దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న అధికారులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ ఉపాధి హామీ అమలు దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీసీఈఓ రఘువరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, పీఆర్ ఏఈ రమేశ్, సూపరింటెండెంట్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది, సర్పంచ్‌లు కోనుకటి అరవింద్, పెంతల రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, కంప్యూటర్ అపరేటర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

మహాముత్తారం: వరినారుపై గడ్డిమందు పిచికారీ చేసి ధ్వంసం చేసిన సంఘటనలో ఒకరిపై కేసునమోదు చేసినట్ల పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రహీం అనే రైతుకు చెందిన వరి నారు మడిపై అదే గ్రామానికి చెందిన అబ్దుల్ సత్తార్ అనే వ్యక్తి గడ్డిమందు పిచికారీ చేయడంతో వరి నారు మాడిపోయింది. దీంతో సుమారు రూ.30వేలు నష్టం జరిగినట్లు బాధితుడు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

మొక్కులు చెల్లించుకున్న ప్రజాప్రతినిధులు



శివకేశవ ఆలయంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

టేకుమట్ల: మండలంలోని వెలిశాలలో కొనసాగుతున్న శ్రీశివకేశవ ఆలయంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, సర్పంచ్, ఎంపీటీసీలు పాలాల సరోత్తంరెడ్డి, చింతలపెల్లి విజయాస్వామిరావు, ఆది సునీతరఘు, వజ్రసారయ్య, గునిగంటి మహేందర్, వెలిశెట్టి సురేష్, నల్లబెల్లి రమారవీందర్, మహిపాల్‌రెడ్డి, బిక్కినేని సంపత్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు కత్తి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

పొదుపు పథకాల పరిమితి పెంపు

భూపాలపల్లి అర్బన్: కేంద్ర బడ్జెట్ 2023లో తపాలాశాఖ వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా పలు మార్పులతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ భూక్య విజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్ ప్రవేశపెట్టగా తపాలాశాఖ విస్తరణకు తగు కేటాయింపులు చేయటం జరిగిందని అన్నారు. పొదుపు పథకాల పరిమితి పెంచినట్లు తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలందరికీ బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సేవలను అందించటం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాలా సేవలు మరింత విస్తృతం చేయటానికి నూతనంగా తపాలా కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టిందని తెలిపారు.

మహాముత్తారం: కేంద్రబడ్జెట్‌లో తపాలాశాఖకు పెద్దపీట వేసిన నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని పెద్దపల్లి డివిజనల్ పోస్టల్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాతాదారులకు ఆర్థిక చేయుత నిచ్చేందుకు ఇప్పటికే పలు పథకాల వడ్డీ రేట్లను పెంచిన కేంద్రప్రభుత్వం తాజాగా పలు స్కీమ్‌లలో డిపాజిట్ పరిమితులు భారీగా పెంచిందన్నారు. ఎంఐసీలో సింగిల్ ఖాతాకు అత్యధిక పరిమితి రూ.4లక్షల 50వేల నుంచి రూ.9లక్షల వరకు అదేవిధంగా జాయింట్ ఖాతాకు రూ.9లక్షల నుంచి రూ.15లక్షల వరకు పెంచడంతోపాటు వడ్డీరేటు 6.7శాతంగా నిర్ణయించిందని పేర్కొన్నారు. అలాగే సీనియర్ సిటీజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్)లో ఇప్పటివరకు ఉన్న అత్యధిక పరిమితి రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు పెంచడంతో పాటు వడ్డీరేటు 8శాతంగా ఉంచారని వివరించారు. ఇప్పటికే ఆడపిల్లల కోసం సుకన్య పథకం ఉండగా మహిళలు ఆడపిల్లల భవిష్యత్ కోసం మరో కొత్తస్కీమ్ మహిళ బచత్‌సమ్మాన్ యోజన పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కొత్త పథకంలో అత్యధికంగా రూ.2లక్షల వరకు జమ చేసుకోవచ్చని కాల పరిమితి 2సంవత్సరాలు కాగా వడ్డీరేటు 7.5శాతంగా ఉంటుందని పేర్కొన్నారు.

గుడుంబా స్వాధీనం

ఏటూరునాగారం: ఛత్తీస్‌గఢ్ నుంచి అక్రమంగా మండలంలోని పలు ప్రాంతాలకు తరలిస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన పాన్‌కింది రవి, గట్టు రవి, గట్టు రమేష్, మడకం సతీష్‌లు కలిసి ఆటో, బైక్‌లో గుడుంబాను తరలిస్తుండగా గురువారం రొయ్యూర్ సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 280 లీటర్ల గుడుంబా, 8 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని, ఆటో, బైక్ సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామన్నారు. అలాగే నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

సన్మానం




వినోద్‌ను సన్మానిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: నేతకాని మహర్ కుల హక్కుల మంచిర్యాల జిల్లా యువజన అధ్యక్షుడు చల్లూరి వినోద్ గురువారం జిల్లా కేంద్రానికి రాగా, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బౌతు రమేష్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతి, భూమయ్య, సురేష్, రాజేష్, భిక్షపతి పాల్గొన్నారు.

కళాశాలల్లో రాజకీయం సరికాదు

కాళేశ్వరం: కళాశాలల్లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట రాజకీయం సరికాదు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని డిగ్రీకాలేజీలో అన్నదాన కార్యక్రమానికి వచ్చిన పుట్ట మధు రాజకీయ వేదికగా మార్చారని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చదువుకున్న వ్యక్తిగా సరస్వతీ నిలయాలుగా మంథని నియోజకవర్గాన్ని మార్చారన్నారు. జెడ్పీ చైర్మన్‌కు చిత్తశుద్ధి ఉంటే జిల్లాకు వచ్చిన మెడికల్ కాలేజీని సబ్‌డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయాలని, పీజీ కాలేజీ తీసుకు రావాలని సూచించాడు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా వద్ద మాట్లాడుతున్న దావూద్

ఏటూరునాగారం: ఆశవర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రొయ్యూరు పీహెచ్‌సీ ఎదుట ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రొయ్యూరు వైద్యాధికారి వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సరిత, మాధవి, విజయలక్ష్మి, శారద తదితరులు ఉన్నారు.